294) శ్రీ/రాగమాలిక

ప॥ వెఱపు దెలుపు నీ వేగిరమే నీ- । వెఱిగియు నెఱుగక యేమంటివో ॥

చ॥ గోరపు రుధిరము గురియు గోళ్ళ నీ- । తోరమైన యా తొడ మీద ।
గోరంటగోళ్ళ కోమలి నిలువగ । ఈ రసమందక నేమంటివో ॥

చ॥ నెత్తురు బెదవుల నీమొక మలరగ । బిత్తరి వీడెపు బెదవులతో
మత్తకరి గమన మాటలాడగా । ఎత్తిన మదమున నేమంటివో ॥

చ॥ ఆనన రౌద్రము నట్ట హాసమున । పూనిన నిను గని బొమ ముడితో ।
లే నగవుల నదలింపెడి సిరితో । హీనాధికముల నేమంటివో ॥

చ॥ పెదపెద యూర్పుల పేగుల జందెపు- । టుదరముతో నీవుండుచును ।
చెదరిన పయ్యెద చెరగు జారుసతి । యెదురెదురను నేమంటివో ॥

చ॥ చింపి నెరుల నీ శిరసు ముడుచు కొని । కంపముడిగి వేంకటపతివై ।

**************************************************************************************



**************************************************************************************

లంపట మందుచు లక్ష్మీ సతితో । ఇంపులు నెరపుచు నేమంటివో ॥